


# C P Rachakonda congratulated the police for quickly solving the cases of bike theft and chain snatching

**(Capital Information)**

**Hyderabad,** May 26 : Rachakonda CP has warned that strict action will be taken against chain snatchers. Head Constable Tirupatiah, HG Jagan, immediately arrested the accused in the bike theft case that took place on May 23 in Ibrahimpatnam Police Station under Rachakonda Commissionerate, similarly responded immediately in the chain snatching case that took place on May 24 in Yacharam Police Station and arrested the accused Constable P.Krishna and HG Santosh were felicitated and awarded by Rachakonda Commissioner DS Chauhan IPS at his camp office in LB Nagar on Thursday. On this occasion, the commissioner warned that strict action will be taken against those who commit bike thefts and chain snatchers.

# చైన్ స్నాచర్లను వదిలిపెట్టం

## కేసులను ఛేదించిన పోలీసులను అభినందించిన రాచకొండ కమిషనర్



**నవతెలంగాణ-హయత్ నగర్**

చైన్ స్నాచర్లను వదిలిపెట్టం అని రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ హెచ్చరించారు. శుక్రవారం ఎల్బీనగర్‌లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసులను ఛేదించిన పోలీసులను కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న జరిగిన బైక్ దొంగతనం కేసులో వెంటనే నిందితులను పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ తిరుపతయ్య, హోమ్ గార్డ్ జగన్..అదేవిధంగా యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 24న జరిగిన చైన్ స్నాచింగ్ కేసులో తక్షణమే స్పందించి నిందితులను పట్టుకున్న కానిస్టేబుల్ పి. కృష్ణ, హోమ్ గార్డ్ సంతోష్‌లను అభినందించి, నగదు రివార్డులను అందజేసినట్లు తెలిపారు.ఆయన వెంట ఎల్బీనగర్ జోన్ డీసీపీ సాయి శ్రీ, వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం రెడ్డి, యాచారం ఇన్‌స్పెక్టర్ లింగయ్య లు ఉన్నారు.

# చైన్ స్నాచర్లపై కఠిన చర్యలు తప్పవు

## - రాచకొండ సిపి డిఎస్ చౌహాన్



**మన తెలంగాణ/ ఎల్బీనగర్:** చైన్ స్నాచర్ల మీద కఠిన చర్యలు తప్పవని రాచకొండ కమిషనర్ సిపి డిఎస్ చౌహాన్ హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో ఇబ్రహీంపట్నం ఠాణా పరిధిలో మే 23వ తేదీన బైక్ దొంగ తనం కేసులో నిందితుని పట్టుకున్న హెడ్‌కానిస్టేబుల్ తిరుపతయ్య , హోంగార్డు జగన్, యాచారం పిఎస్ పరిధిలో మే 24వ తేదీన చైన్‌స్నా చింగ్ కేసులో నిందితులను పట్టుకున్న హెడ్‌కానిస్టేబుల్‌ను కృష్ణ, హోంగార్డు సంతోష్‌లను ఎల్బీనగర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వారిని అభినందించి రివార్డులను కమిషనరు అందించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చైన్‌స్నాచర్లు, బైక్ దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.